APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



పాక్ అరాచకాలకు గట్టిగా సమాధానం చెబుతున్న మోడీ

2 లో..



ఈ యేడాది ముందుగానే రుతు పవనాలు

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 11 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 279 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# ఉగ్రదాడి ఇక యుద్ధ చర్యే

- అందుకు దీటుగా బదులిచ్చేందుకు సిద్ధం
- పాక్‌ను హెచ్చరించిన భారత ప్రభుత్వం
- పాక్‌పై పూర్తిస్థాయి యుద్ధానికి ఆమోదం
- ప్రధాని సమక్షంలో త్రివిధ దళాల సమావేశంలో నిర్ణయం
- గత రెండు రోజుల పరిణామాలపై సుదీర్ఘంగా చర్చ
- ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను ధ్వంసం చేసిన ఆర్మీ
- సంధి ప్రగల్భాలను నమ్మొద్దంటున్న నిపుణులు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

పాకిస్తాన్‌కు భారత్ సీరియస్ వార్నింగ్ ఇచ్చింది. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణిస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ రెచ్చిపోతే అంతకు మించి ప్రతిదాడితో విరుచుకు పడాలని నిర్ణయించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన త్రివిధ దళాధిపతులతో జరిపిన అత్యున్నత స్థాయి సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. పాక్‌పై పూర్తి స్థాయి యుద్ధానికి మోదీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని సమాచారం. ఇకపై ఏ ఉగ్రదాడినైనా యుద్ధ చర్యగా పరిగణించాలని, అంతే తీవ్ర స్థాయిలో బదులివ్వాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని తెలిసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ ఈ కీలక సమావేశంలో పాల్గొన్నారు. భారత్‌లో 26 లొకేషన్లపై పాక్ డ్రోన్ దాడులకు ప్రతిగా శనివారం తెల్లవారు జామున నాలుగు పాక్ ఎయిర్‌బేస్‌లపై భారత్ దాడులు చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ ఈ సమావేశం నిర్వహించారు. దేశ భద్రతా విషయంలో మరింత కఠిన వైఖరి ప్రదర్శించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రయోజనాలను దెబ్బతీసేలా భవిష్యత్తులో ఎలాంటి ఉగ్రవాద చర్యలకు పాల్పడినా దానిని యుద్ధ చర్యగా పరిగణించాలని సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు ఆ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఇకపై ఉగ్రవాద చర్యలను కేవలం



మిగతా 2వ పేజీలో..



# పాక్ వక్రబుద్ధి

- కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘన
- అమెరికా అధినేతకు పాకిస్తాన్ ఝలక్
- వార్ వద్దంటూనే దాడులకు తెగబడ్డ వైనం
- మళ్లీ భారత భూభాగంపై డ్రోన్ల ప్రయోగం
- పాక్ నీచబుద్ధిని తిప్పికొట్టిన భారత సైనికులు
- ప్రధాన నగరాలు లక్ష్యంగా వైమానిక దాడులు

**న్యూఢిల్లీ - నీలగిరివార్త :**

పాకిస్తాన్ తన వక్రబుద్ధిని మరోసారి నిరూపించుకుంది. పాకిస్తాన్ సంధి మాటలను నమ్మొద్దని పలువురి హెచ్చరికలను నిజం చేసింది. భారత్- పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటల్లోనే నీచానికి దిగజారింది. మధ్యవర్తిత్వం నెరపిన అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కే షాకిచ్చింది. ఉచ్ఛనీచాలు మరిచింది. శనివారం రాత్రి తిరిగి భారత భూభాగంపైకి డ్రోన్లను ప్రయోగించింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన కొన్ని గంటలకే మళ్లీ పాకిస్తాన్ నియంత్రణ రేఖ వెంబడి కాల్పుల విరమణను ఉల్లంఘించింది. దీంతో భారతదేశం ప్రతీకారం తీర్చుకుంటోంది. భారత, పాకిస్థాన్ సరిహద్దు వెంబడి కొనసాగుతున్న కాల్పుల విరమణ ఉల్లంఘనల నేపథ్యంలో ఇస్లామాబాద్, రావల్పిండి, లాహోర్ వంటి ప్రధాన పాకిస్తాన్ నగరాలను లక్ష్యంగా చేసుకుని భారతదేశం ప్రతీకార దాడులు నిర్వహించింది. భారత ఆపరేషన్ సియాల్‌కోట్, నరోవాల్‌లోని సైనిక స్థావరాలతోపాటు పాకిస్తాన్‌లోని మూడు ముఖ్యమైన సైనిక వైమానిక స్థావరాలను తాకినట్లు సమాచారం. ఈ దాడులలో ఎయిర్-టు-సర్ఫేస్ క్షిపణులు, డ్రోన్‌లు ఉన్నాయని, ఫలితంగా కీలకమైన పాకిస్తాన్ వైమానిక ఆస్తులు ధ్వంసం అయ్యాయని ఇండియా చెబుతోంది. అయితే, దీనికి విరుద్ధంగా, పాకిస్తాన్ సైన్యం ఈ వాదనలను తిరస్కరించింది. ఈ దాడిలో ప్రాణనష్టం లేదా భౌతిక నష్టం జరగలేదని పేర్కొంది. అటు, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా పాక్ సీజ్ ఫైర్ ఉల్లంఘనని వీడియో సహా ధృవీకరించారు. పాక్ చేస్తున్న కాల్పులను, డ్రోన్ అటాక్స్ ను ఆయన వీడియో సహా తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఇది పాకిస్థాన్ దురాగతానికి అద్దం పడుతోంది. ఇలా ఉండగా, పాకిస్తాన్ శనివారం మధ్యాహ్నం 3.35 గంటలకు భారతదేశ డీజీఎంవోకు ఫోన్ చేసింది. రాత్రి 7 గంటల నుండి భూమి, వాయు, సముద్రంపై కాల్పులు, సైనిక చర్యలను నిలిపివేయాలని ఇరుపక్షాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అవగాహనను అమలులోకి తీసుకురావాలని ఇరుపక్షాలకు సూచనలు ఇవ్వబడ్డాయి. మే 12న మధ్యాహ్నం 12 గంటలకు డీజీఎంఓలు మళ్ళీ మాట్లాడుకుంటారని చెప్పి గంటల సమయం కాకముందే పాక్ మళ్లీ తన నీచపు బుద్ధిని చాటిచెబుతోంది. ఇది డోనాల్డ్ ట్రంప్‌కు శరాఘాతమనే చెప్పాలి.

## కాల్పుల విరమణ ఉల్లంఘనలో పాక్ రికార్డు

- ఏనాడూ ఒప్పందాలను పట్టించుకోని దాయాది
- ఉగ్రమూకలను ఉసిగొల్పుతూ... దాడులకు పాల్పడే నైజం

**న్యూఢిల్లీ :**

పాక్ ఎప్పుడూ నమ్మదగిన శత్రువు కాదు. నిరంతరంగా పక్కలో బల్లెంలానే వ్యవహరించింది. అనేక యుద్దాల్లో ఓడినా దానికి బుద్ధి రాలేదు. ఎప్పుడూ కయ్యానికి కాలు దువ్వడం అలవాటు చేసుకుంది. ఉగ్రవాదులను పెంచి పోషించి, భారత్‌లో మారణహోమం సృష్టించడం ఆనవాయితీగా పెట్టుకుంది. అయితే పహల్గామ్ ఊచకోత తరవాత భారత్ గట్టిగా సమాధానం ఇవ్వడంతో దెబ్బకు దయ్యం వదిలింది. అయితే ఉగ్రమూకలను పోషించకుండా పాక్ ఉంటుందా..అక్కడి సైన్యం ఉండనిస్తుందా అన్నదే సమస్య. అయితే ఏ మాత్రం ఉగ్రచర్యలకు దిగినా భారత్ మరోమారు సైనిక చర్యకు దిగడం ఖాయం. ఇదిపాక్‌కు కూడా తెలుసు. కాల్పుల విరమణలో ఇది ప్రధాన అంశం కానుంది. నిజానికి దీనిని పూర్తిస్థాయి యుద్దానికి తీసుకుని వెళ్లి పాక్ భరతం పట్టాలని ప్రధాని మోడీ గట్టి పట్టుదలతో ఉన్నా అంతర్జాతీయంగా వచ్చి ఒత్తిళ్లకు తలొగ్గక తప్పలేదు. ఇకముందు కాశ్మీర్ లేదా భారత్‌లో ఎలాంటి ఉగ్ర చర్యలు జరిగినా అందుకు పాక్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. ఇకపోతే కాల్పుల విరమణ జరిగినా భారత్ తీసుకున్న

మిగతా 2వ పేజీలో..



# అట్టహాసంగా మిస్ వరల్డ్ పోటీలు

- జయజయహే రాష్ట్ర గీతాలాపనతో ప్రారంభం
- 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన
- ప్రారంభ వేడుకలకు దూరంగా ఉన్న సిఎం రేవంత్

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. శనివారం సాయంత్రం గచ్చిబౌలి స్టేడియం వేదికగా పోటీలను ప్రారంభించారు. 110కిపైగా దేశాలకు చెందిన సుందరీమణులు ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు. భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో 'జయజయహే తెలంగాణ' రాష్ట్ర గీతం ఆలాపనతో పోటీలు మొదలయ్యాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. 250 మంది కళాకారులతో పేరిణి నృత్య ప్రదర్శన నిర్వహించారు. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. భారత్, పాకిస్థాన్ యుద్ధం నేపథ్యంలో హైదరాబాద్‌లో జరిగే మిస్ వరల్డ్ 2025 పోటీలపై పడింది. ఈ క్రమంలో 72వ మిస్

మిగతా 2వ పేజీలో..



# బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

- నివాళి అర్పించిన మంత్రి సవిత
- ఊరేగింపుగా స్వగ్రామానికి చేరిక
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్
- ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య

**శ్రీసత్యసాయి - నీలగిరివార్త :**



ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు-, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో



## ఆపరేషన్ సిందూర్‌లో కీలక ఉగ్రవాదులు హతం

వివరాలు వెల్లడించిన రక్షణశాఖ వర్గాలు

**న్యూఢిల్లీ :**

ఆపరేషన్ సిందూర్‌లో జైష్-ఎ-మొహమ్మద్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలకు సంబంధించిన కీలక ఉగ్రవాదులను భారత ఆర్మీ మట్టుబెట్టినట్లు అధికార వర్గాలు తెలిపాయి. మే 7వ తేదీ

మిగతా 2వ పేజీలో..

# ఆపరేషన్ కగార్‌కు బ్రేక్

- తాత్కాలికంగా నిలిచిపోయిన మావోయిస్టుల ఏరివేత
- కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి
- సరిహద్దులోకి వెళ్లేందుకు ఆదేశాలు

**ములుగు- నీలగిరివార్త :**



ఆపరేషన్ కగార్‌పై ఆపరేషన్ సిందూర్ ఎఫెక్ట్ పడింది. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌కు కేంద్రం తాత్కాలిక బ్రేక్ వేసింది. భారత్ - పాకిస్థాన్ వార్ నేపథ్యంలో కేంద్రం సంచలన నిర్ణయం తీసుకుంది. మావోయిస్టులను ఏరివేసేందుకు కర్రెగుట్టలను జల్లెడ పడుతున్న సీఆర్పీఎఫ్ బలగాలు వెనక్కి రావాల్సిందిగా కేంద్రం ఆదేశించింది. దీంతో కర్రెగుట్టల్లో మావోయిస్టుల వేటకు విరామం పడింది. దాదాపు ఐదు వేల మందికి పైగా బలగాలను కేంద్రం వెనక్కి రప్పిస్తోంది. కర్రెగుట్టల నుంచి బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని సీఆర్‌పీఎఫ్ కోబ్రా జవాన్లను తమ

మిగతా 2వ పేజీలో..

## కాల్పుల విరమణపై అఖిలపక్షం

- ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటు
- అన్ని విషయాలు సమగ్రంగా చర్చించాలి
- ప్రభుత్వానికి కాంగ్రెస్ డిమాండ్
- కాల్పుల విరమణను స్వాగతించిన ఒమర్
- శాంతికి భారత్ పెద్దన్న పాత్ర పోషించాలన్న మెహబూబా

2 లో..



## జనావాసాలపై దాడులతో రెచ్చగొడుతున్న పాక్

- ఢిల్లీ లక్ష్యంగా పాక్ క్షిపణి ప్రయోగం
- హతాఫ్-2 మిస్సైల్‌ను అడ్డుకున్న భారత్
- హర్యానాలోని సిర్సా వద్ద కూల్చివేత
- శ్రీనగర్ ఎయిర్‌పోర్టుపైనా దాడికి యత్నం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఒక పక్క భారత దళాల ధాటికి విలవిలలాడుతున్నప్పటికీ.. పాకిస్థాన్ తన వక్ర బుద్ధి చూపిస్తూనే ఉంది. భారత్ పై మిస్సైళ్లతో దాడికి పాల్పడుతూ రెచ్చగొడుతోంది. జనావాసాలు

మిగతా 2వ పేజీలో..



## ఔటర్ రింగ్ రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఆగిఉన్న వాహనాన్ని ఢీకొట్టిన కారు
- ఇద్దరు వ్యక్తుల సజీవ దహనం

**హైదరాబాద్- నీలగిరివార్త :**

నగర శివారు ఔటర్ రింగ్ రోడ్డుపై శనివారం ఘోర ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న వాహనాన్ని ఓ కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మంటలు చెలరేగి రెండు వాహనాలు కాలిపోయాయి. కారులో ఉన్న

మిగతా 2వ పేజీలో..



NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త



తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 10 -5 -2025



## ఎంపిజే జిల్లాల ప్రాంతీయ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



మార్కాపురం , మే 10,నీలగిరి వార్త ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ప్రకాశం, పల్నాడు, గుంటూరు, పోస్టర్ ఆవిష్కరణ ఎన్టీఆర్ జిల్లాల ప్రాంతీయ మహాసభ మే నెల 25వ తేదిన గుంటూరునందు జరుగుతున్నందున దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణంలోని స్థానిక యంపీజె ఆఫీసులో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంపీజే రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ పెరుగుతున్న మతోన్మాదం, అన్యాయం, లంచగొండితనం, అంటరానితనాన్ని నిర్మూలించినప్పుడే దేశం పురోభివృద్ధి వైపుకు వెళ్తుందని, అలాగే భారత్ లో పాకిస్థాన్ పాల్పడుతున్న తీవ్రవాదానికి వ్యతిరేకంగా కుల, మతాలకు అతీతంగా ఒక్కటై ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కొన్ని శక్తులు సోషల్ మీడియా వేదికగా ఒక మతానికి వ్యతిరేకంగా విషం కక్కుతున్న తీరు మార్చుకొని మతోన్మాదం, తీవ్రవాదానికి వ్యతిరేకంగా ఐకమత్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యంపీజె మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ అబ్దుల్ రసూల్, ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ ఖాసిం, పట్టణ అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి, ఉపాధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి, షేక్ అబ్బాస్, నాయకులు షేక్ అమీర్, రహ్మతీయ మస్జిద్ కార్యదర్శి షేక్ భాషా, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ మన్నెను సత్కరించిన విజయ్ సోషల్ సర్వీసు ట్రస్టు చైర్మన్ " సంద్రపాటి "

### ఇలాంటి మహోన్నత వైద్యులు ఎర్రగొండపాలెంలో ఉండడం ప్రజల పుణ్యం

ఎర్రగొండపాలెం టౌన్ (ముడమంచు.గురవయ్య యాదవ్ ) : నీలగిరి వార్త



ఎర్రగొండపాలెం రవీంద్ర నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ మన్నె రవీంద్రకు వీసా హెల్త్ కేర్ ఎక్సెన్స్ అవార్డు 2025 గాను ఉత్తమ సేవా రంగంలో ప్రావీణ్యం గావించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ మన్నే రవీంద్ర కు అవార్డు లభించడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తూ,ఈ నేపథ్యంలో భాగంగానే శనివారం నాడు విజయ్ సోషల్ సర్వీసు ట్రస్ట్ చైర్మన్ " సంద్రపాటి.విజయ్ కుమార్ " మర్యాదపూర్వకంగా డాక్టర్ మన్నెను స్వయంగా కలిసి ఆయనకు పూలమాలలు వేసి శాలవులతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు " మందా. మరియబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి..

### శ్రీ లక్ష్మి చెన్న కేశవ స్వామి దేవస్థానంలోప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు

మార్కాపురం , మే 10,నీలగిరి వార్త: ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున



పట్టణ బిజెపి అధ్యక్షులు పాదార్తి ఆంజ నేయులు అధ్యక్షతన బిజెపి మార్కాపురం అసెంబ్లీ కన్వీనర్ పి వి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు శని వారం ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహిం చారు. పహల్గామ్ ఉగ్రవాదుల దాడికి ప్రతి చర్యగా భారత ప్రభుత్వ%శీ% చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవ్వా లని, పాక్ ముష్కరులను మట్టు పెట్టే శక్తి మనోధర్యం భారత సైనికులకు ప్రసాదిం చాలని ప్రార్థించారు. గత నెల 22వ తేదీన జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ హిందువులపై పాకిస్తాన్ ఉగ్ర వాదులు కాల్పులలో మరణించిన మన భరతమాత ముద్దుబిడ్డలు పై జరిగిన ఉగ్ర దాడి ప్రతికారంగా ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వం లో కేంద్ర ప్రభుత్వం రాజ్ నాథ్ సింగ్, అమీషా, అజిత్ దోవెల్, జయశంకర్ మరియు మన దేశ ఆర్మీ, నేవి ఎయిర్ ఫోర్స్ సారధ్యంలో పాకిస్థాన్లోని ఉగ్రవాద స్థావరాలపై %శ్రీ% దాడులు చేసి వంద మంది ఉగ్రవాదులు మట్టు పెట్టడం జరిగింది. మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ త్రివిధ దళాల అధిపతులు పోరాట ఫలితం ముస్ముందు కూడా దే%జ%శం విజయ పదంలో నడిపించాలని స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్ర మంలో జాతీయ కౌన్సిల్ మెంబర్ శాసనాల సరోజిని, బొంతల కృష్ణ, మధ్యల లక్ష్మి, దేవిశెట్టి చంద్రశేఖర్, డాక్టర్ కిరణ్ గురుమూర్తి, సత్యం, ప్రవీణ్ శివప్రసాద్, సతీష్, పాల్గొన్నారు.

## డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్‌గా సి హెచ్ అశోక్ కుమార్ రెడ్డి

### మర్యాదపూర్వకంగా కలిసిన మిత్రబృందం



మార్కాపురం, మే 10,నీలగిరివార్త: ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

ఇటీవల కనిగిరి నుంచి సాధారణ బదిలీలలో భాగంగా మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీసు నందు డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ (డి ఏ ఓ ) గా సిహెచ్ అశోక్ కుమార్ రెడ్డి (బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారి మిత్రులు కమల పురి శ్రీనివాసరావు చక్క రాంగోపాల్, తాడువాయి నరసింహారావు, సర్దార్, అజీజ్, మరియు వినుకొండ శివ నారాయణ లు మర్యాద పూర్వకంగాకలిసి శుభాకాంక్షలు తెలియజేయడమైనది.

## ఆన్లైన్ మనీ యాప్‌లపై బాధితుల్లారా జరభద్రం..?

- ఎక్కువ మందిని చేర్పిస్తే అధిక లాభం ఇస్తామంటూ ప్రలోభాలు...
- మీరు పెట్టిన డబ్బులు రెట్టింపవుతాయని యాప్ నిర్వాహకులు....
- కింద చేరే వ్యక్తులు డబ్బులు కడుతుంటే పైన ఉన్న వ్యక్తులకు డబ్బులు వస్తూ ఉంటాయి...
- ఏ క్షణంలోనైనా ఆన్లైన్ మనీ యాప్ ఆగిపోయే అవకాశం ఉంది..?
- మీరు పెట్టిన పెట్టుబడులకు ఎవరు గ్యారెంటీ..?
- ప్లే స్టోర్ లో వచ్చే ప్రతి మనీ యాప్ కు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా..?
- ఆలోచించండి..ప్రజల్లారా మీ డబ్బులు ఊరకేం రాలా..?




బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ఆర్థిక లావాదేవీలను,సైబర్ మోసాలతో ముడిపెట్టి జరుగుతున్న నేరాల్లో ఇది కూడా ఒకటి.గతంలో ఇలాంటివి చాలా జరి గాయి. ఇందులో ప్రత్యేకత ఏంటంటే స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా గొలుసుకట్టు పద్ధతిలో ఎక్కువ మందిని మోసం చ్టెసి డబ్బులు దోచుకోవడం."అధిక మొత్తంలో రిటర్న్ ఇస్తామంటే ఆశపడి డబ్బులు పోగొట్టుకున్నాం" అని కృష్ణాజిల్లా విజయవాడకు చెందిన అనేక మంది పోలీసులను ఆశ్రయించారు.ఈ కేసును విచారించిన పోలీసులు అదొక గొలుసు కట్టు విధానమని,మోసమని తెలిపారు.

**బలహీనతే పెట్టుబడి .....**

"డేటామీటర్ ఏఐ యాప్‌ను సంక్షిప్తంగా డాయ్ యాప్ అంటున్నారు.ఇదొక మనీ సర్క్యులేషన్ చైన్ లింక్ యాప్.ఇది ఆరు సంవత్సరాల నుంచి లావాదేవీలు నిర్వహిస్తోంది.దీని మెయిన్ బ్రాంచ్ ప్రకాశంజిల్లా యర్రగొండపాలెంలో దీని లిం కులు ఉన్నట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు.మీరు పెట్టిన డబ్బులు రెట్టింపవుతాయని యాప్ నిర్వాహకులు చెబుతారు. మీరు మరికొందరిని చేర్పిస్తే వాళ్ల ద్వారా మీకు కమీషన్ వస్తుందని నమ్మిస్తారు. ఇలాకృష్ణాజిల్లా, ప్రకాశం, కర్నూలు, కడపలో చాలా మంది అందులో డబ్బులు పెట్టాక చివరకు ఆ యాప్‌ను ఏదో ఒక రోజు ఆపేస్తారు.మరుసటి క్షణంలో వందల మంది కోట్ల రూపాయల డబ్బును పోగొట్టు కుంటారు.ఇప్పటికే 173 మంది బాధితులు దాదాపు రూ.5 కోట్లు నష్టపోయినట్లు పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదులు అం దాయంటా..?ఇది తెలుగు రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కాదంటా..? దేశంలోని చాలా ప్రాంతాలకు ఈ చైన్ నెట్‌వర్క్ విస్తరించింది.ఉదాహరణకు ఇందులో వీ1 నుంచి వీ7 వరకు వేర్వేరు లెవల్స్ ఉంటాయి.ఒక వ్యక్తి పది మందిని గ్రూపులో జాయిన్ చేయించి రూ.30 వేలు పెట్టుబడి పెట్టిస్తే ఆ వ్యక్తికి నెలకు రూ.1,000 కమీషన్ వస్తుంది.60 మందిని జాయిన్ చేయిస్తే వీ3కి చేరుకుంటారు. గరిష్టంగా 500 మందిని జా యిన్ చేయించగలిగితే వీ7 లెవల్‌కి చేరుకుంటారు.అలా కోటి రూపాయలు ఇన్వెస్ట్ చేయిస్తే,ఆ వ్యక్తికి నెలకు రూ.లక్ష వరకు డబ్బులు ఇస్తామని ఆ యాప్‌లో రాశారు." "పేటీఎం ద్వారా రోజుకు రూ.99 వేల వరకు రీఛార్జ్ చేసుకోవచ్చు.అలా రీఛార్జ్ చేసుకున్న వెంటనే ఈ అమౌంట్ యాప్‌లో కనిపిస్తుంది.లక్ష రూపాయలు దాటితే వేరే అకౌంట్ నెంబర్లు ఇస్తారు"అని సైదులు తెలిపారు."రూ.99వేలు కడితే రోజూ రూ.3818 లెక్కన 15 రోజుల పాటు ఇస్తామని చెప్పారు. తర్వాత మనం కట్టిన డబ్బు వెనక్కి ఇస్తామని చెప్పారు.దాంతో నేను చేరాను.మరో 15 మందిని చేర్పించాను.వాళ్లకు కూడా రోజూ అమౌంట్ వచ్చేది.

అలా జులై 19 వరకు లావాదేవీలు జరిగాయి. కమీషన్లు కూడా చెల్లించారు.జులై 20,21న ఆఫర్లు పెట్టారు.రూ.15 వేలు కడితే రూ.30 వేలు అకౌంట్‌లో పడుతుందని చెప్పారు.అలా నమ్మి నేను రూ.74,000 పెట్టాను.22వ తేదీ నుంచి విత్ డ్రాయల్ ఆగిపోయింది.23వ తేదీ కల్లా మోసపోయామని తెలిసింది.

**'కింద స్థాయి వారు నష్టపోతారు'**

ఇదొక చైన్ సిస్టమ్.అంటే కింద చేరే వ్యక్తులు డబ్బులు కడు తుంటే పైన ఉన్న వ్యక్తులకు డబ్బులు వస్తూ ఉంటాయి. ఇలాం టి పిరమిడ్ స్కీముల వ్యవస్థలో డబ్బులను ఒకచోట పెట్టుబడిగా పెట్టి తద్వారా వచ్చే ఆదాయాన్ని సభ్యులకు పంచడం అనేది ఉండదు.కొత్తగా చేరే వారు చెల్లించే డబ్బుల నుంచే కమీషన్లు లేదా ప్రతిఫలం చెల్లిస్తుంటారు. ఇటువంటి స్కీములను ప్రారం భించే వారి ఉద్దేశం డబ్బులను దోచుకోవడమే తప్ప ఇందులో వ్యాపారం, లాభ నష్టాల లాంటివేమీ ఉండవు.అందుకే తక్కువ సొమ్ము పెట్టుబడి పెడితే అధిక మొత్తం చెల్లిస్తామని ఆశ చూపిస్తుంటారని పోలీసులు తెలిపారు.

ఇలాంటి స్కీముల్లో స్వల్పకాలంలోనే రెట్టింపు డబ్బులు చెల్లిస్తామని వల విసురుతారు."యాప్‌లో మీ డబ్బులు ఇంత ఉన్నాయని చూపిస్తారు.కానీ డబ్బులు మన బ్యాంక్ అకౌంట్‌కు ట్రాన్స్ఫర్ కావు.యాప్ నిర్వాహకులు డబ్బులన్నీ తీసుకుని ఆ తర్వాత యాప్‌ను బ్యాన్ చేస్తారు. దీంతో కొత్తగా అందులో జాయిన్ అయిన వారందరూ నష్టపోతారు"అని సామాజిక మేధావులు తెలిపారు.

ఇలాంటి మోసాలపై ప్రజలు అవగాహనతో ఉండాలని సూచించారు.

**ఎలా ఫిర్యాదు చేయాలి..?**

డబ్బులు నష్టపోకూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు చెబుతున్నారు.సులభంగా డబ్బులు వస్తున్నాయంటేనే అందులో ఏదో తప్పు లేదా మోసం ఉందని అర్థం చేసుకోవాలి. తక్కువ కాలంలో రెట్టింపు లాభాలు,వడ్డీ ఇస్తామని ఎవరు చెప్పినా కచ్చితంగా అనుమానించాలి.తెలిసినవాళ్లు,స్నేహితులు, బంధువులు చెప్పారని కాకుండా సొంతంగా పరిశోధించి తెలు సుకోవాలి.అత్యాశకు పోయి డబ్బులు పెడుతూ పోతే ఏదో ఒక రోజు కచ్చితంగా మోసపోతారు.ఇంటర్నెట్‌లో ఇటువంటి మోసాల నివారణకు సంబంధించి చాలా సమాచారం అందు బాటులో ఉంది. వాటిని చదివి తెలుసుకోవచ్చు.ఒకవేళ మోసపోతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1903కి ఫోను చేసి ఫిర్యాదు చెయ్యాలి.సైబర్ నేరాల్లో తొలి గంట చాలా ముఖ్యం అని పోలీసులు చెబుతున్నారు.మోసపోయినట్లు గుర్తించిన వెంటనే పోలీసులను సంప్రదించాలి. దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో కంప్లయింట్ చెయ్యాలని వారు సూచించారు.

**కోసమెరుపు :-**

పైన పేర్కొనబడిన ఆన్లైన్ మనీ యాప్ మాదిరిగానే పశ్చిమ ప్రకాశంజిల్లాలో కూడా పలు పోలీస్ స్టేషన్లోకి కూడా ఇలాంటి ఆన్లైన్ మనీ మోసాల పై బాధితులు కొందరు ఫిర్యాదులు చేసిన ప్పటికీ, పోలీస్ శాఖ అధికారులు ముందుగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపట్టకుండానే బాధితులను బెదిరిం పులకు గురి చేయడం పట్ల ఆన్లైన్ మనీ యాప్ మోసగాళ్లకు, కొందరు అవినీతి పోలీసులకు మధ్య లాలూచీ ఏంటో, లాభమేంటో అర్థం కావడం లేదంటూ మరికొందరు బాధితులు లబోదిబో మంటున్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాం గం స్పందించి తక్షణమే బాధితుల ఫిర్యాదుల మేరకు ఎఫ్ఐఆర్ చేర్చి, విచారణ చేపట్టి అక్రమార్కులను చట్టపరంగా శిక్షించి, బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా నాకు చర్యలు తీసుకోవాలని సామాజిక మేధావులు వాపోతున్నారు.(...మరిన్ని వివరాలతో సోమవారం నాడు ఎర్రగొండపాలెం మండల కేంద్రంగా జరుగుతున్న ఆన్లైన్ మనీ యాప్ మోసాల పై మీ నీలగిరి వార్త దినపత్రికలో ప్రత్యేక సంచిక ప్రచురణ జరుగును.)

## శ్రీ రామానుజనగర్ గోవింద క్షేత్రంలో నరసింహస్వామి జయంతి ఉత్సవం

### శ్రీ రామచంద్ర రామానుజ జీయర్ గారి పర్యవేక్షణలో నిర్వహణ

### శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాల విజయవంతం.

### కార్యక్రమ నిర్వాహక బాధ్యులు పీవీ నరసింహారావు

చెన్నూరి అన్వేషి, ప్రత్యేక ప్రతినిధి నీలగిరివార్త

శ్రీ రామానుజనగర్ గోవింద క్షేత్రంలో గల శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో రేపు సా యంత్రం ఐదు గంటలకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి జయంతి సందర్భంగా ఆలయంలో నరసింహ స్వామికి జయంతి ఉత్సవం శ్రీరామచంద్ర రామానుజ జీయర్ గారి పర్యవేక్షణ లో జరుగుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపాకటాక్షములు పొంది కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా నిర్వాహకులు పీవీ నరసింహారావు తెలియజేశారు.



శ్రీ వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టా కార్యక్రమాల విజయవంతం

శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలు శ్రీరామచంద్ర రామానుజ జీయర్ గారి పర్యవేక్షణలోఅయిదురోజుల పాటు ఘనంగా



నిర్వహించటం జరిగాయని పీవీ నరసింహారావు తెలిపారు. కార్యక్రమాలనిర్వహణలో సహకారం అందించిన శ్రీ గోవింద సమూహ సభ్యులకు,ప్రజలకు పాత్రికేయ సోదరులకం దరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు నరసింహ రావు తెలిపారు.

## శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో సప్తమ వార్షికోత్సవం

### 12 సోమవారం దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు

### అత్యంత వైభవంగా సప్తమ వార్షికోత్సవం

### పెద్ద ఎత్తున తరలి రావాలి

దేవరకొండ నీలగిరి వార్త

శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానం దేవరకొండ సప్తమ వార్షికోత్సవ సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్‌ని మరియు రామావత్ రవీంద్ర కుమార్ మాజీ శాసనసభ్యులు దేవాలయం తరఫున ప్రత్యేకంగా ఆహ్వా నించి కరపత్రం అందజేయడం జరిగిందని ఆలయ అధ్యక్షులు



వనం జగదీశ్వర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వనం జగదీశ్వర్ కోశాధికారి చేరి



పల్లి ఎల్లయ్య గౌరవ సలహాదారులు పున్న వెంకటేశ్వర్లు వనం యాదయ ఉపాధ్యక్షులు గాజుల రాజేష్ సహాయ కార్య దర్శి పగిడిమేరి సతీష్ కార్యవర్గ సభ్యులు మాకం చంద్రమౌళి పున్న వెంకటేశ్వర్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో హిందూ ఏక్తాయాత్ర పోస్టర్ ఆవిష్కనించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా హిందువులను సంఘటితం చేయడమే లక్ష్యంగా మన ప్రియతమ నాయకులు పార్లమెంట్ సభ్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో నిర్వహించే యాత్రకు పెద్ద ఎత్తున కరీంనగర్ కు వేములవాడ నుంచి హిందువులను బయలుదేరి యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఇప్పుడు దేశంలో జరుగుతున్న దాడులు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ నుండి పెద్ద ఎత్తున కరీంనగర్ హిందూ ఏక్తా యాత్రకు 22 మే రోజున పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కోల కృష్ణ రేగుల మల్లికార్జున్ రేగుల రాజ్ కుమార్ వివేక్ రెడ్డి కట్కం శీను అన్నం నరసయ్య గుంటి కనకయ్య గుడిసె మనోజ్ వాసం మల్లేశం బిల్ల కృష్ణాహరి సగ్గు రాహుల్ నామాల శేఖర్ సాయి రేగుల శ్రీకాంత్ రంజిత్ రెడ్డి తడుక రాజు బచ్చువంశీ నాగరాజు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల కళాకారులకి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

హనుమకొండ నందు దక్షిణ తెలంగాణ ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశమునకు ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ నందగిరి రజనీకాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశమునకు ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస రావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి రెడ్డి రాష్ట్ర కో కన్వీనర్ జానకి రెడ్డి టీయూఎఫ్ టీవీ ఛానల్ ప్రతినిధి వెంగళ భాస్కర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాది అనిల్ కుమార్ వీరాస్వామి వీడియో ప్రతినిధి తాడూరి గగన్ కుమార్ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ భూపాల్ గ్రేటర్ నాయకులు దయానంద్ జగన్ యాదవ్ చారి కొండ స్వామి సుదర్శన్ రావు శివకుమార్ నేత ఫోరం ఆఫీస్ ఇన్చార్జి శ్రీధర్ ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల కోఆర్డినేటర్ బొడ్డు రాములు హనుమకొండ జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం కన్వీనర్ వెన్నమల్ల వెంకటేష్ వివిధ విభాగాల జిల్లాల అధ్యక్షులు కన్వీనర్లు కోఆర్డినేటర్లు ఉద్యమ కళాకారులు కళాకారిణీలు పాల్గొన్నారు.

ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి జ్యోతి వెలిగించి కార్యక్రమానికి ప్రారంభించారు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 2వ తారీకు వరకు తెలంగాణ ఉద్యమకారుల కళాకారులకి ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని అన్నారు. కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రాచీనమైన ఆధ్యాత్మిక వారసత్వ, సాంప్రదాయ, సాంస్కృతిక పురాణాల సారాంశాన్ని బోధించే జానపద సకల కలలను లక్ష్యంగా ఉద్యమ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్రం లోని వివిధ కళల ఉద్యమ కళాకారుల ఉద్యమకారుల రౌండ్ టేబుల్ సమావేశంలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఉద్యమ కళాకారులందరూ నిరుపేద కళాకారులు కనీసం ఉండడానికి ఇండ్లు లేని నిరుపేద కళాకారులు చాలా మంది ఉన్నారని గుర్తుచేస్తూ అర్హులైన ఉద్యమ కళాకారులకు ఇందిరమ్మ ఇండ్ల కోటలో ఇండ్లను మంజూరీ చేసి ప్రభుత్వం గుర్తించి 250 గజాల స్థలాన్ని ఇవ్వాలని అర్హులైన వారికి నెలకు 25,000 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడు కుంటున్నామని అన్నారు.

## 15 లక్షల 28 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు



నీలగిరి ఎల్లారెడ్డి:

ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులు 55 మంది లబ్ధిదారులకు15 లక్షల 28 వేల రూపాయలు మంజూరయ్యాయి .స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా గారి ఆధ్యర్యంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులుమరియు యూత్ అధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## చిత్రకారున్ని ఘనంగా సన్మానం చేసిన మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్



నీలగిరి వార్తలు ఎల్లారెడ్డి:-

ఎల్లారెడ్డి పట్టణానికి చెందిన చిత్రకారుడు చుక్క గోపాల్ గౌడ్ ను ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ మరియు జనార్దన్ గౌడ్ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



ఉమ్మడి జిల్లాలో పాలిసెట్ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తయ్యాయని నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కో%-%ఆర్డినేటర్లు జేఎం శ్రీనివాస్, విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ప్రకటన విడుదల చేశారు. నిజామాబాద్, కామారెడ్డిలో కలిపి మొత్తంగా 22 సెంటర్లను కేటాయించామని వివరించారు.నిజామాబాద్‌లో 16 సెంటర్లలో 6,540 మంది విద్యార్థులు, కామారెడ్డిలోని 6 సెంటర్లలో 2,900 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అలాగే ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష జరుగనుందని, ఉదయం 10 గంటల నుంచే విద్యార్థులను సెంటర్లలోకి అనుమతిస్తామని స్పష్టం చేశారు. ఒక్క నిమిషం లేటయినా హాల్ లోకి అనుమతి లేదు.అభ్యర్థులు తమ వెంట ఒక హెచ్‌బీ పెన్సిల్, బ్లాక్ ఆర్ బ్లూ పెన్, హాల్ టికెట్ తీసుకొని రావాలని సూచించారు. పరీక్ష కేంద్రంలోకి వాచ్‌లు, మొబైల్ ఫోన్లు, పర్సులు, షూ, ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించారన్నారు. హాల్‌టికెట్‌పై ఫొటోస్ స్పష్టంగా లేని అభ్యర్థులు గెజిటెడ్ ఆఫీసర్ ద్వారా తమ ఫొటోని ధ్రువీకరణ చేయించుకోవాలని సూచించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా



నీలగిరి వార్త ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ అన్న ఆదేశాల మేరకు శనివారం మృతుల కుటుంబలను పరామర్శించిన ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ సాయిబాబా. ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్ల గ్రామానికి చెందిన పండుగు లత మెదడులో రక్తం గడ్డకట్టి విషయమై హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మొన్న రాత్రి మరణించారు..అలాగే అదే గ్రామానికి చెందిన చీకుల రాములు నిన్నటి రోజున రాత్రి గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న కురుమ సాయిబాబా అలాగే ఇరు కుటుంబాలను శాసనసభ్యులు ఆదేశాల మేరకు దృష్టిలో పెట్టి వారికీ ఏదైనా సహాయం అందేలా చూస్తామని చెప్పడం జరిగింది.ఆయనతోపాటు ఎల్లారెడ్డి మండల బీసీ అధ్యక్షులు భాస్కర్, స్ సి అధ్యక్షులు సంజీవులు,వెల్లుట్ల పేట మరియు గ్రామ అధ్యక్షులు రాజయ్య, అంజయ్య, యూత్ అధ్యక్షులు రాజు యాదవ్,సీనియర్ నాయకులు అంజయ్య, వెంకటరములు, హన్మాండ్లు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## నకిలీ గల్ఫ్ ఏజెంట్లు తీరు మార్చుకోకపోతే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు

### 23 మంది వద్ద 80 లక్షల వరకు డబ్బులు తీసుకొని ఉపాధి నిమిత్తం విదేశాలకు పంపిస్తా అని మోసం చేసిన సయ్యద్ అశ్వకు అరెస్ట్ రిమాండ్ తరలింపు.

### ఈ సంవత్సరం జిల్లాలో నకిలి గల్ఫ్ ఏజంట్ల పై 17 కేసులలో 22 మంది అరెస్ట్..

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే..



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నిజాంబాద్ జిల్లా భింగల్కు చెందిన సయ్యద్ అశ్వకు అను గల్ఫ్ ఏజెంట్ సిరిసిల్ల జిల్లాకు చెందిన 23 మందికి అజర్ బైజాన్ దేశంలో కంపెనీ వీసా మంచి జీవితం ఉంటుందని అందరికీ మాయమాటలు చెప్పి 80 లక్షల రూపాయలు డబ్బులు తీసుకొని అందరిని అజర్ బైజాన్ దేశం యొక్క విజిట్ వీసాపై పంపించి మోసం చేయగా తంగలపల్లి మండలం మండపల్లి గ్రామనికి చెందిన పంజా వేణు, తండ్రి మల్లయ్య అనే వ్యక్తి సయ్యద్ అశ్వకుపై తంగాలపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి విచారణ అనంతరం రిమాండ్ తరలించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా నుంచి ఉపాది నిమిత్తం గల్ఫ్ వెళ్ళేవారు నకిలీ ఏజెంట్లకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని, ఇమ్మిగ్రేషన్, చట్ట బద్ధత ఉన్నవారు నుంచి వీసాలు పొందాల న్నారు. ప్రభుత్వం నిబంధనలు ఉల్లంఘించి గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న వారు తమ వైఖరి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్ప వని, జిల్లాలో గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు చేస్తే తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా నుండి ఉపాధి కోసం వెళ్ళే వారి వద్ద నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని, నకిలీ వీసాలు ఇచ్చి ,పాస్ పోర్ట్ లు దగ్గర ఉంచుకొని ఇవ్వకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ ఏజెంట్ల పై జిలాల్లో ఈ సంవత్సరం 17 కేసులలో 22 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు.ఉపాధి కోసంగల్ఫ్ వెళ్లేవారు నకిలి ఏజెంట్లను ఆశ్రయించి మోసపోవద్దని, గల్ఫ్ దేశాలకు వెళ్ళు వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించి వారి ద్వారానే వీసాలు పొందవలసిందిగా సూచించారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకొనుటకు నకిలీ గల్ఫ్ ఏజెంట్ల వివరాలు తెలియజేయడానికి జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ 8712656411 లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించవచ్చని సూచించారు.

## సాక్షి ఎడిటర్ పై దాడిని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డి పై ఆంధ్రప్రదేశ్ పోలీసులు చేస్తున్న దౌర్జన్యాన్ని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. తర్వాత ఆర్డీవోకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వంగపల్లి అంజయ్య స్వామి

నీలగిరి వార్త



యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ఆశ్రమ నిర్వాహకులు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మంత్రాలయం శ్రీ గురు రాఘవేంద్ర స్వామి ఆలయం దర్శించుకుని రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ శ్రీ గురు రాఘవేంద్ర స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడం అభినందనీయం అని త్రివిధ దళాలకు మన బలం కల్పించాలని భారత దేశం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.

## వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు గోల్డ్ మెడల్ అందజేత

### విద్యార్థులను అభినందించిన కళాశాల కరెస్పాండెంట్ డా " కేతాబోయిన మల్లిఖార్జున్

దేవరకొండ నీలగిరి వార్త

ంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ 2025 మార్చ్ లో జరిగిన పరీక్ష ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులకు వరుసగా ఎం పీ హెచ్ డబ్ల్యు (మహిళ) నందు రాగిపాణి వైశాలి 496/500 కూతటి అనూష 495/500 మరియు శవ్వ అశ్విత 471/500 రాష్ట్ర ర్యాంకులతో ముందున్నారు. ఎం ఎల్ టి కోర్సు నందు ఎరువ హరీష్ 480/500 మరియు వస్కుల కావ్య 472/500 అలాగే ఇటి విభాగం లో గన్నెబోయిన కావ్య 465/500 మార్కులతో నల్లగొండ జిల్లా లో ఉత్తమ మార్కులతో ముందంజలో ఉన్నారు. రెండవ సంవత్సరం విద్యార్థులకు ఎం ఎల్ టి విభాగం లో ఐనవోని అంజలి 976/1000, టేకులపల్లి చైత్ర 975/1000 %డ% నేనావత్ కీర్తన 943/1000 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకు లు పొందగ ఎం పి హెచ్ డబ్ల్యు (మహిళ)కోర్స్‌లో కుంటిగొర్ల అంకిత 938/1000, కాసాని పూజిత 934/1000, గొడ్డేటి మాధురి 931/1000 ఎలక్ట్రికల్ టెక్నాలజీ నందు వెంపటి చంద్రశేఖర్ 921/1000,అన్నపూరి శ్రీనివాస్ 920/1000 రాష్ట్ర ర్యాంకులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లయన్ రాజేష్ మాటాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి... అనుకున్న లక్ష్యం చేరుకొని, ఉన్నత శిఖరములు అధిరోహించాలని



కొనియాడారు.ఈ సందర్భంగా వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల కరెస్పాండెంట్ కేతాబోయిన మల్లిఖార్జున్ మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధించడంలో ఎప్పుడూ ముందుంటుందని ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర ర్యాంకులు సాధించిందని గర్వంగా తెలియజేశారు. వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆడారపు గణేష్ మాట్లాడుతూ మా వివేకానంద ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రతి సంవత్సరం మా రికార్డులను మేమే బ్రేక్ చేసుకుంటున్నాము అని అన్నారు. మాకు సాటి ఎవరూ లేరు మాకు పోటీ ఎవరూ కారు అంటూ ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నాగెల్లి సుధాకర్, అధ్యాపకులు పెండం రోజా, ఆడారపు గౌతమ్,సుష్మ మేడమ్, అనిత మేడమ్




కరుణాకర్ తదితరులు పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## అంతర్జాతీయ మదర్స్ డే శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

నీలగిరి వార్త :-



మే 11 అంతర్జాతీయ మదర్స్ డే పురస్కరించుకొని రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తల్లిదండ్రులు ఉన్నప్పుడు వారి విలువ తెలియదని . తల్లిదండ్రులు ఈ లోకాన్ని విడిచి వెళ్ళినాక వాళ్ళ విలువ తెలుస్తుంది అని ఉన్నప్పుడు వాళ్లకు విలువ ఇవ్వాలని తల్లిదండ్రులు ప్రత్యక్ష దైవాలని అందుకే తల్లినీ మించిన మరో దైవం లేదని తెలియజేయడం జరిగింది.

# సేవాలాల్ మహారాజ్, మారెమ్మ తల్లిను దర్శించుకున్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్





నీలగిరివార్త /మే 10/నల్గొండజిల్లా ప్రతినిధి :శంకర్

నాగార్జున సాగర్ నియోజకవర్గం, తిరుమలగిరి సాగర్ మండలంలోని తిమ్మాయి పాలెం గ్రామంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, మారెమ్మ తల్లిని నల్లగొండ ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ దర్శించుకున్నారు. ఈ సందర్భాంగా ఎమ్మెల్యే కోటాలో శంకర్ నాయక్ ఎమ్మెల్సీ గా ఎన్నికై మొట్టమొదటిసారిగా గ్రామానికి విచ్చేసినందుకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ నిర్వహించి, వారిని శాలువా కప్పి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు మేరావత్ మునినాయక్, కాంగ్రెస్ నాయకులు శౌరి నాయక్, హాసుమా నాయక్, వస్సి నాయక్, నాగేందర్ నాయక్, బాల నాయక్, మాత్రు నాయక్, లాలు నాయక్, బద్రి నాయక్, అనిల్, సాయి,శ్రీరాం నాయక్,వినోద్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు ఉన్నారు.

# సింధూరం సింహనాదమై... అనే కవితా తోరణాలతో

నీలగిరి వార్త కోదాడ సూర్యాపేట జిల్లా..సీఆర్కే....

కోదాడ రచయితల సంఘం కోశాధికారి, మరియు సీ.ఈ.వో.ఎం.ఎస్ విద్యా సంస్థలు కోదాడ, అధ్యాపకులు, రచయిత సాహిత్యాభిలాషి, సాహితీ మిత్రుడు సేకు శ్రీ నివాసరావు రచించిన ,"సింధూరం సింహనాదమై....



సింధూరం సింహానాదమై...
భరతమాత కండ్లల్లో
రౌద్రం సింధూరమై మెరిసింది.
విరబోసుకున్న కురులు
ఈటెలై ఎగిసి పడుతున్నాయి.
అంతమొందించే అదనుకోసం
అనుక్షణం కాపు గాస్తుంది.
కేవలం ఉగ్రవాదంతో రగిలే
ముష్కరులనే మట్టుబెట్టాలని,
కదిలింది అమ్మ కదనరంగానికి
ద్రోహులకు బుద్ధి చెప్పాలని.
అమాయకులను చంపడం
మా అభిమతం కాదు,
దండెత్తిన దగా కోరులను
వదిలిపెట్టడం మాకు చేతకాదు.
అందుకే
సింధూరం సింహనాదమై
మతోన్మాదాన్ని మట్టు బెట్టి
కాళిక గా కదిలింది
భరతమాత నుదుటిన
“సింధూర్”గా మెరిసింది...

జై భారత్ మీ సేకు శ్రీనివాస రావు సీ. ఈ .వో . .యం .యస్ విద్యా సంస్థలు కోదాడ మరియు కోదాడ రచయితల సంఘం, కోశాధికారి, (కోరసం).. సింహనాదమై “ అనే కవితను ఉగ్రవాద దాడుల నేపథ్యంలో దీనిని తన రచనా పటిమను భరతమాతకు సింధూరం మై మెరిసింది....

# యువత దేశ సేవకు రండి

**ఈనెల 12 నుండి ఇండియన్ ఆర్మీలో ప్రవేశం కోసం ఫిజికల్ ఉచిత శిక్షణ**

**ఇండియన్ ఆర్మీ లో చేరేందుకు ఉచిత శిక్షణ ఇవ్వనున్న ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య**

**దేవరకొండ ముదిగొండ రోడ్డు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం గ్రౌండ్లో**

**ఉదయం 6 నుంచి 8 వరకు**

**18 నుండి 42 సంవత్సరాల డిగ్రీ పూర్తి చేసిన యువతకు ఉచిత శిక్షణ**

**దేశ భద్రత కోసం యువతను సైన్యంలో చేర్పించాలి**

**కొత్త ఆలోచనలకు శ్రీకారం చుట్టిన ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య**

దేవరకొండ నీలగిరి వార్త




దేశ సేవకు రండి ఇండియన్ ఆర్మీ ఆహ్వానిస్తుందని అందుకోసం యువతను ఇండియన్ ఆర్మీలో చేరేందుకు ఉచిత శిక్షణ ఇవ్వడానికి ముందుకు వచ్చారు దేవరకొండ పట్టణానికి చెందిన ఇండియన్ ఆర్మీ జవాన్ జక్కుల సీనయ్య. ఈ సందర్భంగా ఆయన శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ దేశ సేవకు రండి ఇండియన్ ఆర్మీలో చేరండి అంటూ 12 – 5– 2025 నుండి దేవరకొండ పట్టణంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రతిరోజు ముదిగొండ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గ్రౌండ్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఇండియన్ ఆర్మీలో చేరేందుకు మే 12 నుండి జూన్ 10 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్న తరుణంలో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఉచితంగా గ్రౌండ్లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క అవకాశాన్ని నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తనను సంప్రదించ చాల్సిన ఫోన్ నెంబర్స్ 8499993029.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరివార్త /మే 10/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పట్టణంలో విస్తృతంగా పర్యటించారు..గతంలో చేపట్టిన,చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలనుపరిశీలించారు.రామచంద్రగూడెం వై జంక్షన్, తడకమల్ల %ఠ% రోడ్ వద్ద ప్రమాదకరంగా మారిన ఫౌంటెన్ లు పరిశీలించారు..నూతనంగా మంజూరైన ఫ్లై ఓవర్లు నిర్మిం చాల్సిన ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం హనుమాన్ పేట ఫ్లైఓవర్ కింద చిరు వ్యాపారులకు నిర్మించ తలపెట్టిన సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని పరిశీలించి మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.అదేవిధంగా కళాభారతి ఆడిటోరియంలో మున్సిపల్,రెవిన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి–వీడియో ప్రజెంటేషన్ ద్వారా పట్టణంలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్‌కు వివరించారు.దానితోపాటు అభివృద్ధి పనుల పేరిట గతంలో జరిగిన అవినీతిని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు.వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ అవినీతిపై పూర్తి విచారణ చేపడతామని, పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు..ఇలా నియోజకవర్గ సమస్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా



సమస్యలను వివరించిన మొట్టమొదటి ఎమ్మెల్యే మీరే అంటూ కలెక్టర్ బత్తుల లక్ష్మారెడ్డిని అభినందించారు.ప్రధానంగా డంపింగ్ యార్డ్ తో సమీపకాలనీ ప్రజలు తీవ ఇబ్బందులు తొలగించేందుకు పట్టణానికి సుదూర ప్రాంతంలో స్థల సేకరణ జరపాలంటూ ఆదేశించారు...

అధునాతన ట్రీట్మెంట్ ప్లాంట్ తో కూడిన డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు...

ఎన్టీఆర్ మున్సిపల్ కాంప్లెక్స్,ఆర్టీసీ కాంప్లెక్స్,రోడ్డు వెడల్పు కు ఇబ్బందికరంగా మారిన న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు స్థానిక అధికారులు పూర్తి వివరాలతో ప్రతిపాదనను పంపినట్లయితే లీగల్ సెల్ ద్వారా సమస్యల పరిష్కారం




కొరకు కృషి చేస్తామన్నారు...పెరిగిన జనాభాకు అనుగుణంగా మున్సిపల్ సిబ్బందిని పెంచేందుకు ప్రతిపాదన లను సిద్ధం చేయాలని మున్సిపాలిటీ అధికారులను ఆదేశిం చారు. గతంలో నిర్మించిన ఫౌంటెన్లు కారణంగా జరిగిన ప్రమాదాల వివరాలు అందచేసినట్లయితే... ఆ స్థానంలో పునర నిర్మాణం జరిపి ప్రమాద నివారణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో నూతనంగా నిర్మాణం జరుపుకుంటున్న ఎత్తిపోతల పథకాల పనుల పురోగతిపై సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి,కుందూరు జైవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లతో కలసి కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.....

# యుద్ధ వీర యోధులకు, వీర వనితలకు మద్దతు ప్రకటిద్దాం.. విజయీభవ అని దీవించుదాం

**రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి**

**చకిలం రాజేశ్వర రావు**

నీలగిరి వార్త /మే 10/నల్గొండజిల్లా ప్రతినిధి :శంకర్

మన దేశ చరిత్రలో ప్రస్తుతం భారత్ పాక్ మధ్య జరుగుతున్న తీవ్రమైన సంఘర్షణలో ఒక క్లిష్టమైన సమయం సమీపిస్తున్న ఈ ముహూర్తంలో, ప్రతికూల పరిస్థితుల మధ్య కూడా మన సైన్యం మరియు పౌరుల యొక్క సంకల్పం గొప్పగా ఉందని అదే మనకు శ్రీరామరక్ష అని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.

భారత్–పాకిస్థాన్ సంఘర్షణలో మన దేశానికి మనకు దుర్భేద్యమైన రక్షణ కవచంగా ఉంటూ, మనల్ని సురక్షితంగా ఉంచడం కోసం వీరోచితంగా పోరాడుతున్న మన సైన్యానికి, త్రివిధ సైనిక దళాల్లోని మన వీర యోధులు, యోధురాళ్లకు మన రాష్ట్ర ప్రజలందరం ఏకమై, కుల మత ప్రాంతాల కతీతంగా మన సైన్యానికి మనస్ఫూర్తిగా మద్దతు ప్రకటించాలని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు అన్నారు.ఆపరేషన్ సింధూర్, మన సైన్యం యొక్క అసాధారణ శౌర్యానికి మరియు వ్యూహాత్మక నైపుణ్యానికి నిదర్శనమనీ, ఇది మన దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడేందుకు మరియు దేశ పౌరుల రక్షణకు సైన్యం యొక్క అచంచల ప్రతిబద్ధతను ప్రదర్శిస్తుంది అని తెలియజేశారు. మన కోసం, మనం దేశ పౌరుల స్వేచ్ఛ మరియు భద్రత కోసం ప్రాణాలను పణంగా పెట్టే మన సైనికుల సాహసానికి మనందరం సలామ్ కొట్టాల్సిందే అని చకిలం రాజేశ్వర రావు అన్నారు. ఈ కఠిన సమయాల్లో, తెలంగాణ రాష్ట్రంగా 33 జిల్లాల్లోని మనమందరం ఐక్యంగా నిలిచి బలంగా ఉండటం అత్యంత ముఖ్యం అని అంటూ, మన దేశం కోసం అపారమైన త్యాగాలు చేస్తున్న మన వీరుల కుటుంబాలకు మన సహభాగిత్వాన్ని చూపించి, వారి కుటుంబాలకు అండగా ఉండడం మన ప్రథమ కర్తవ్యంగా ఉండాలని ఆయన కోరారు. మనదేశ పౌరుల భద్రతను, మరియు పౌరుల రక్షణను నిరంతరం పర్యవేక్షిస్తూ అవిశ్రాంతంగా పనిచేస్తున్న మన సైనిక దళాల అచంచల నిబద్ధతను గుర్తించి వారికి జేజేలు పలుకుదాం అని రాజేశ్వర రావు పేర్కొన్నారు. .

అత్యంత సంక్షోభ సమయాల్లో మన దేశం ఎల్లప్పుడూ ఎదుర్కొన్న సవాళ్లను జయించిందనీ, మన సామూహిక స్థైర్యం నుండి శక్తిని పొంది, ఎవరికీ తీసిపోని దేశభక్తితో మన సైన్యానికి మద్దతు ఇవ్వవలసిన అవసరాన్ని నొక్కి చెపుతూ, మనమంతా కలిసి సైన్యానికి అండగా నిలిచి, ఎటువంటి సవాళ్లనైనా అవలీలగా అధిగమించి, ఇంకా మరింత బలంగా ఎదగాలని, అందుకు మనందరి సంఘీభావం అవసరం అని తెలిపారు. తెలంగాణా ప్రతి పౌరుడు ఐక్యంగా నిలిచి, మన సైనిక దళాలకు మద్దతు ఇవ్వాలని మరియు దేశ ఐక్యత,



సమగ్రత పట్ల మన నీతి, నిబద్ధతను పునరుద్ఘాటించాలని కోరుతూ, సాహసంతో, దృఢ నమ్మకంతో, మరియు ఎన్నో ప్రతికూలతలోను జయించే మన దేశ సామర్థ్యంపై అచంచల విశ్వాసంతో మన మద్దతును ప్రకటిద్దాం అని చకిలం రాజేశ్వర రావు అన్నారు..

# మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టపరంగా చర్యలు తప్పవు

**డ్రైవింగ్ చేస్తున్న మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, లేదా వాహనాలు ఇచ్చిన వారు శిక్షార్హులే**

**సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషను నందు**

**మైనర్లకు, వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చిన**

**సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్**




నీలగిరి వార్త, సూర్యాపేట:–

మైనర్లు వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా వుంటుందని, మైనర్లకు తల్లిదం డ్రులు వాహనాలు ఇవ్వవద్దని సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ అన్నారు. శనివారం నాడు సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషను నందు ఇటీవల ట్రాఫిక్ పోలీసుల తనిఖీలలో పట్టుబడిన 73 మంది మైనర్లకు వారి తల్లిదండ్రులకు జిల్లా ఎస్పి నరసింహ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి మాట్లాడుతూ నూతన భారత ప్రభుత్వ చట్టాల ప్రకారం మైనర్లు వాహనాలు నడిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు చేపడుతామని అన్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ పట్టుబడినా, ప్రమాదాలకు కారణమయినా వారిపై పోలీసు స్టేషను నందు కేసు నమోదు చేయడం జరుగుతుందని, వారికి



25 సంవత్సరాల వయసు వచ్చే వరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వబడదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులు లేదా వాహన యజమాని కి 25000/– రూపాయల జరిమానా తో పాటు మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం వుందని అన్నారు. ఒకసారి పొలిసు స్టేషన్ లో కేసు నమోదు అయితే, మీ పిల్లల భవిష్యత్తు దెబ్బతింటుందని, ఉద్యోగ సమయంలో, వీసా, పాస్ పోర్ట్ ఇచ్చే సమయంలో ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను క్రమశిక్షణ తో పెంచాలని తెలిపారు. మనదేశంలో ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాలలో లక్ష యాభై వేలమంది మరణిస్తున్నారని, అలాగే లక్షలాది మంది ప్రమాదాలలో కాళ్లు, చేతులు కోల్పోయి, అంగవైకల్యం చెందుతున్నారని అన్నారు. కాబట్టి వాహనదారులు ప్రయాణ సమయంలో తగిన జాగ్రత్తలు పాటించి, క్షేమంగా ప్రయాణం చేయాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి ఇటీవల ప్రతిరోజూ న్యాయస్థానంలో హాజరు పరచి జరిమానాలు విధించేలా పోలీసు శాఖ ద్వారా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. మోతాదుకు మించి మద్యం సేవిస్తే ఒకరోజు జైలు శిక్ష కూడ పడుతుందని తెలిపారు. వాహన దారులు రాంగ్ రూట్‌లో ప్రయాణం చేయవద్దని, ప్రమాదాలకు కారణం కావద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి పార్థసారథి, పట్టణ సిఐ వీర రాఘవులు, రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్సైలు ఆంజనేయులు, బాలు నాయక్, సాయిరాం, ఏడుకొండలు, ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

# ఘనంగా ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహ స్వామి నగర సంకీర్తన



నీలగిరి వార్త, సూర్యాపేట:–

మే నెల 10 నుండి 12 వరకు ఉండ్రుగొండ లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయంలో జరిగే స్వామి వారి జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం సంతోషిమాత దేవాలయం నుంచి పురవీధుల గుండా కొత్తబస్టాండ్ వరకు స్వామి వారి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అడుగడుగునా స్వామివారికి మంగళహారతులు పట్టి ,నీళ్లు ఆరబోసి కొబ్బరి కాయలు కొట్టారు. కోలాట భక్త బృందంచే నిర్వహించిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. మూడు రోజుల పాటు జరుగు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని కమిటీ సభ్యులు పిలుపు నిచ్చారు.ఈ శోభాయాత్ర లో దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు, గిరిదుర్గం అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఆదుర్తి రామయ్య, బందకవి కృష్ణమోహన్, కలకోటి నర్సయ్య, చింతల మల్లయ్య, ఆకారపు మురళి కృష్ణ, కట్టెకోల గోపాల కిషన్ రావు, ఆకారపు మురళీకృష్ణ, వాసా కృష్ణ, బోనగిరి విజయ్ ఉమార్, పబ్బ ప్రకాష్, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, మహేశ్వరం రవిచంద్ర, చకిలం వెంకటేశ్వర రావు,చకిలం నిర్మల, గుండా శ్రీనివాస్, గోపారపు రాజు, వనమాల బిక్షపతి, పోటుగంటి శంకర్, అబ్బూరి వినోద్, బొబ్బిలి శ్రీనివాస రెడ్డి, బచ్చు పురుషోత్తం, బజ్జూరి శ్రీనివాసు, అర్చకులు కృష్ణమాచార్యులు, యాదగిరి ఆచార్యులు, మనోహర శర్మ తదితరులు ఉన్నారు.

# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్న వితరణ



**అన్నదానంపుణ్యకార్యం. సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ.**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:

మునగాల:మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరాఅనాధ వృద్ధాశ్రమంలో.కోదాడ పట్టణానికి చెందిన.కె,నరేష్ ( పోలీస్ ) పుట్టినరోజు ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైనంపల్లి. గ్రామానికిచెందిన కె గోపి %ఁ% శ్రావణి దంపతుల వివాహ వార్షికోత్సవంసందర్భంగా ఆశ్రమంలోఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు వారి సంయిక్త ఆధ్వర్యంలో అన్నదానకార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి మండలపరిధిలోని నర్సింహాపురం గ్రామానికిచెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణపాల్గొని.ఆయన చేతుల మీదుగాఅన్నదాన కార్యక్రమంచేపట్టారు.డాక్టర్ వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ,ఇలాపుట్టినరోజు వివాహ వార్షికోత్సవాలు.అలాగే వారి వారిగృహాలలో జరిగే వివిధ కార్యక్రమాలసందర్భంగాఇలా ఆశ్రమాలలో అన్నదానం చేయడం పుణ్యకార్యం అని.ప్రతిఒక్కరు స్పందించి ఇలాంటిఆశ్రమాలకు. ఇలాంటిఅ న్నదాన కార్యక్రమాలతో పాటు.ఎవరికి తోచిన విధంగా వారు.నిత్యావసర వస్తువులు కూరగాయలు.ఆశ్రమానికి కావాల్సిన. వివిధ గృహపకరణ వస్తువులతో పాటు వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయ సహకారాలు అందించి అండగా నిలవాలనిఅన్నారు, ఈ కార్యక్రమంలో దాతలు.కె.నరేష్ కె శ్రావణి. డి.గోపి.మనస్వి, ఆశ్రమం నిర్వాహకులు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# భారత సైన్యానికి ప్రధాని నరేంద్ర మోడీకి యావత్ భారత్ అండగా నిలవాలి

**బీసీ విద్యార్థిసంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి**

**పచ్చిపాల రామకృష్ణయాదవ్**

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మే 10



మునగాల:ఉగ్రవాదనిర్మూలనకై దేశ రక్షణ కోసం పోరాటం చేస్తున్న భారతదేశ సైన్యానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి భారతదేశ ప్రజలు పౌరులు అండగా నిలవాలని బీసీవిద్యార్థి సంఘం జాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు శనివారం ఆయన మాట్లాడుతూ, భారత దేశం సర్వ మతాలకు నిలయమని అన్నారు ఉగ్రవాద నిర్మూలనకై ప్రతిష్ఠాత్మకంగా జరిగిన ఆపరేషన్ లో ముస్లిం మహిళ కల్నల్ సోఫియా ఖురేషి మరో సిక్కు మహిళ ఓయోమిక సింగ్ ప్రధాన భూమిక పోషించారని అలాగే భారతదేశా రక్షణ కొరకు క్రిస్టియన్ దేశాలైన అమెరికా ఫ్రాన్స్ ఇటలీ ఇజ్రాయిల్ రష్యా తదితర దేశాలు భారతదేశానికి మద్దతు ఇచ్చాయని భారతదేశం అంటేనే హిందూ ముస్లిం క్రిస్టియన్ బౌద్ధులు సిక్కులు తదితర మతాలకు నిలయమని దేశ రక్షణలో భాగంగా జరుగుతున్న పోరాటానికి యావత్ భారతదేశం కులం మతాల కతీతంగా మద్దతు పలుకుతుండడం శుభ పరిణామనీ యువత మత విద్వేషాలు రెచ్చగొట్టకుండా శాంతియుతంగా సైన్యానికి కేంద్ర ప్రభుత్వానికి మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు ఉగ్రవాద నిర్మూలనకు ప్రపంచ దేశాలు ఏకం కావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఉగ్రముకల దాడిలో ఎంతో మంది బలైపోయారని ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్న పాకిస్తాన్కు గుణపాఠం చెప్పాలన్నారు దేశ రక్షణలో అమరులైన సైనికుల త్యాగాలు మరువలేవని ఆయన అన్నారు.

## ఎన్టీఆర్, పివి పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

తెలుగు వెలుగు సాహితీ వేదిక,తెలుగు ఇండియన్ కల్చరల్ బుక్ ఆఫ్ రికార్డ్స్, కాళోజీ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సంయుక్త నిర్వహణలో తెలుగువారు గర్వించదగిన మహానటుడు విశ్వవిఖ్యాత నటరత్న పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు,సాహితీవేత్త బహుభాషా కోవిదుడు తెలుగు తేజం మాజీ ప్రధాని భారత రత్న పీవీ నరసింహారావు జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఎన్టీఆర్,పివి నరసింహారావు పురస్కారాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ చైర్మన్ పోలోజు రాజ్ కుమార్,జాతీయ అధ్యక్షులు డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మండలి లక్ష్మణ బాబులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బుద్ధ పూర్ణిమ,ఐరావతం,మహానంది,నటరాజ,భారత కీర్తి కిరీటి,నాట్య మయూరి పురస్కారాలను ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. పురస్కారాలకు గాను ఈవెంట్ ఆర్గనైజర్,ఈవెంట్ మేనేజర్,డాన్స్ మాస్టర్లు, యాంకర్లు, సాహిత్యం,రచన,కవులు,కళాకారులు,సంగీతం,నృత్యం,భరతనాట్యం, కూచిపూడి, కోలాటం ,చిత్రలేఖనం,శి ల్పి,నాటకం, జానపదం, మిమిక్రీ, అవధానం, విద్య, వైద్యం, ఇంద్రజాలం,ముకాభినయం,హరికథ,ఒగ్గు కథ,బుర్రకథ,రంగస్థల కళాకారులు, వాస్తు,జ్యోతిష్యం,భక్తి,పురోహితం,యోగా,క్రీడా,సామాజిక సేవా,షార్ట్ ఫిలిం, పర్యావరణ పరిరక్షణ,సైన్స్ అండ్ టెక్నాలజీ,డోలక్,హార్మోనియం,భజన కళా వ్యవసాయం కరాటే,మ్యాజిక్,టీవీ నాటక కళాకారులు యువజన మహిళ సంఘాలు ఉపాధ్యాయ ఉద్యోగ విద్యార్థి,గ్రామీణ అభివృద్ధి తదితర రంగాలలో కృషి చేస్తున్న ప్రతిభావంతులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు మే 15 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం జూన్ 15న హైదరాబాదులో జరుగుతుందన్నారు.
పూర్తి వివరాలకు 9494400158,9100174351 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## భారత్ ఆర్మీకి మద్దతుగా జాతీయ జెండాలతో జర్నలిస్టుల ప్రదర్శన





ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి:

భారత్ ఆర్మీ కి మద్దతుగా ఇల్లందు పట్టణంలో శనివారం జర్నలిస్టులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిలో 20 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో భారత్ ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై మెరుపు దాడిలకు దిగింది. అందుకు పాకిస్తాన్ తన వక్రబుద్ధిని చూపుతూ భారత్ లో పలు రాష్ట్రాల్లో కీలక ప్రాంతాల్లో డ్రోన్లతో కవ్వింపు చర్యలకు పాల్పడింది. పాకిస్తాన్ తీరును నిరసిస్తూ పట్టణంలోని జర్నలిస్టులు పాకిస్తాన్ ఉగ్రదాడిలో అమరులైన భారత జవాన్లకు వారి మృతుల ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. పాకిస్తాన్ కుట్ర తీరును ప్రపంచ దేశాలు గుర్తించాలని జర్నలిస్టులు కోరారు. జర్నలిస్టు ర్యాలీకి సీఐ బత్తుల సత్యనారాయణ, పోలీసులు సంఘీభావం తెలిపారు.

## ఆపరేషన్ సిందూర్లో సైన్యం విజయం సాధించాలని ప్రత్యేక పూజలు




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఆపరేషన్ సింధూర్ లో ఎంతో ధైర్య సాహసోపేతంగా వీరోచితంగా పోరాడుతున్న మన భారత సైన్యానికి ఆ భగవంతుడు మరింత శక్తిని ఇచ్చి విజయపథంలో నడిపించాలని మరియు భారత దేశము సుభిక్షంగా, క్షేమంగా ఉండాలని ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ గౌరవ కమీషనర్ ఆదేశాల మేరకు శ్రీ దాసాంజనేయ స్వామి దేవాలయం టైలర్ స్ట్రీట్ హనుమకొండ నందు విశేంగా పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి మిట్టపల్లి భాస్కర్ అర్చకులు పానుగంటి సంతోష్, సాయితేజ దేవాలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు.పరిపాలన పరమైన కారణాల వల్ల ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు, ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

## హెూమియోపతిక్ మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ సాధించిన చరిత

### కర్ణాటకలో ప్రశంసలు అందుకున్న తెలంగాణ బిడ్డ





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, మే 10:

రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, కర్ణాటక పరిధిలో బెల్గాం నగరంలో గల ఏ.ఎం. షేక్ హెూమియోపతిక్ మెడికల్ కాలేజ్, హాస్పిటల్ అండ్ పీజీ పరిశోధన సెంటర్ లో బ్యాచిలర్ ఆఫ్ హెూమియోపతిక్ మెడిసిన్ అండ్ సర్జరీ (బి.హెచ్.ఎం.ఎస్.) అండర్ గ్రాడ్యుయేషన్ లో అత్యధిక మార్కులు సాధించి నెంబర్ వన్ ర్యాంకును ఖమ్మం నగరానికి చెందిన తుమ్మలపల్లి చరిత సాధించారు. హెూమియోపతిక్ మెడిసిన్ లో టాపర్ గా నిలిచినందుకుగాను గోల్డ్ మెడల్ తో పాటు, ప్రతిష్టాత్మక డాక్టర్ బత్రాస్ స్కాలర్షిప్ కి ఎంపికైంది. ఈ సందర్భంగా జరిగిన గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్సిటీ హెూమియోపతి డీన్ శ్రీమతి. డాక్టర్. సహిదా ఎ. శిరసాంగి చేతుల మీదుగా డిగ్రీ పట్టాను మరియు గోల్డ్ మెడల్ ను చరిత అందుకున్నారు. తుమ్మలపల్లి చరిత దివంగత తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు దివంగత తుమ్మలపల్లి రామారావు చిన్న కూతురు. ఈమె 2019 సంవత్సరంలో జాతీయస్థాయిలో నీట్ ఎగ్జాం లో ర్యాంక్ సాధించి, కర్ణాటక రాష్ట్రంలోని బెల్గాంలో బి.హెచ్.ఎం.ఎస్. కోర్సులో జాయిన్ అయింది. తుమ్మలపల్లి చరిత బెల్గాంలో అడ్మిషన్ తీసుకున్న కొద్ది నెలలకే తండ్రి రామారావు అకస్మాత్తుగా మరణించారు. తండ్రి లేని బాధ నుంచి కోలుకొని, తండ్రికిచ్చిన మాటను నిలుపుకొనుటకుగాను మనోధైర్యంతో చదివి అండర్ గ్రాడ్యుయేషన్ నాలుగు సంవత్సరాలలో ప్రతి సంవత్సరం మొదటి ర్యాంకు సాధించింది.
కాలేజీ చరిత్రలోనే మొదటిసారిగా కర్ణాటక రాష్ట్రం వారు కాకుండా వేరే రాష్ట్రం వాళ్లు మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించటం ఇదే మొదటిసారి. ఈ సందర్భంగా తుమ్మలపల్లి చరిత మాట్లాడుతూ మేము ఇద్దరం ఆడపిల్లలం అయినా కూడా నా తల్లి,తండ్రి చదువులో మమ్మల్ని బాగా ప్రోత్సహించారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అండర్ గ్రాడ్యుయేషన్ లో మొదటి ర్యాంకుతో గోల్డ్ మెడల్ సాధించానని, పీజీ పూర్తి చేసి, నా తండ్రి కోరుకున్న విధంగా పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తానని చెప్పారు. ఈ సందర్భంగా మొదటి ర్యాంకు తో గోల్డ్ మెడల్ సాధించిన తుమ్మలపల్లి చరితను కాలేజీ యాజమాన్యం ప్రత్యేకంగా సత్కరించింది. ఈ కాన్వకేషన్ కార్యక్రమంలో తల్లి విజయలక్ష్మితో పాటు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కల్యాణ బ్రహ్మోత్సవాలు చివరి ఘట్టం

### చక్రస్నానం, ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం, పుష్పయాగంతో సుసంపన్నం





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో గత పదకొండు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఈ రోజు చక్రతీర్థోత్సవం (చక్రస్నానం), ధ్వజ అవరోహణం, ఘటాభిషేకం పుష్పయాగంతో సుసంపన్నమయ్యాయి. అమ్మవారికి ఉదయం గం॥ 04-00లకు నిత్యాహ్నికం పూర్తిచేసిన తర్వాత స్నపనవిధి విశేష పూజాదికములు నిర్వహించి అమ్మవారికి చూర్ణోత్సవం జరిపారు. ఈ రోజు సువాసినీమణులు (ముత్తయిదువలు) అందరూ కలసి జరిపిన చూర్ణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అమ్మవారి అభిషేకానికి పసుపుకొమ్ములు, సుగంద ద్రవ్యాలు అన్నీ ఒకచోట చేర్చి తిరగలిలో వేసి ముత్తయిదువలు విసిరి అమ్మవారికి ఒక పాత్రలో సమర్పించారు. ఈ చూర్ణాన్నే చక్రతీర్థోత్సవంలో మరియు అమ్మవారికి నలుగు పిండిగా ఉపయోగించి స్నపనం జరుపుతారు. చక్రతీర్థోత్సవం (చక్రస్నానం) ముఖ్య అర్చకులు శ్రీ చెప్పెల వెంకటనాగరాజ శర్మ నేతృత్వంలో వైభవంగా నిర్వహింపబడింది. దర్శించిన భక్తులు ఒక దివ్యానుభూతికి లోనయి ఆనంద పరవశులయ్యారు. అనంతరం భేరీతాడనం జరిపి ధ్వజావరోహణం చేశారు. బ్రహ్మోరీత్సవ నిర్వహణలో అధికారుల, అర్చకుల, భక్తులు లేదా తదితరులెవ్వరివల్లనైనా జ్ఞాతాజ్ఞాతంగా జరిగిన పొరపాట్లు లేదా న్యూనాతరిక్త దోషాలవల్ల సంక్రమించే పాపం తొలగిపోయి బ్రహ్మోత్సవ సంపూర్ణ సాంగత్వం కలిగి భక్తులందరికీ శుభాలు ప్రాప్తింపజేయడానికి శాస్త్రంలో చెప్పబడిన ప్రకారం అమ్మవారికి శతఘటాభిషేకం జరిపి రాత్రి పుష్పయాగం నిర్వహించారు. పుష్పయాగంలో అనేకమంది భక్తులు పాల్గొన్నారు. శాస్త్రంలో చెప్పబడిన మేరకు పుష్పయాగంలో అమ్మవారికి అర్చకులు పదిసార్లు జరిపిన దశార్చనారాధన భక్తులకు అనిర్వచనీయమైన అనుభూతిని ప్రసాదించింది. ఈ రోజు కార్యక్రమాలకు ఉభయదాతలుగా శ్రీ లక్ష్మీదేవి అసోసియేట్స్, హైదరాబాదు వారు వ్యవహరించారు.
ఈ రోజు శ్రీ భద్రకాళీ దేవస్థానం, వరంగల్ వారి ఆధ్వర్యవములో నిర్వహింపబడుతున్న శ్రీ భద్రకాళీ సాంగవేద ఆగమ సంస్కృత విద్యాలయాన్ని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం, తిరుపతి వారి అనుబంధ విద్యా సంస్థగా గుర్తింపు ఇవ్వడానికి విశ్వవిద్యాలయం ప్రతినిధి బృందం ప్రొ॥ వేదాంతం విష్ణుభట్టాచార్య వారి నేతృత్వంలో ప్రొ॥ రమేష్బాబు, డా॥ కళ్యాణశాస్త్రి గారలు ఈ రోజు వేదపాఠశాలను సందర్శించి వేదపాఠశాల స్థితిగతులను పరిశీలించి వెళ్ళారు.ఆలయ సహాయ కమీషనర్ ఈ. ఓ శ్రీమతి శేషభారతి మాట్లాడుతూ శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు విజయవంతం కావడానికి సహకరించిన అధికార, అనధికార ప్రముఖులు, దాతలు, భక్తులు, కులసంఘాలు ముఖ్యంగా ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా వారికి ధన్యవాదాలు తెలిపారు.

## యుద్ధంలో వీర మరణం పొందిన వీర జవాన్ మురళి నాయక్ శ్రద్ధాంజలి.




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

మన భారత సైనికుడు మురళి నాయక్ పాకిస్తాన్ ఉగ్రవాదులను తుది ముట్టించుటకై విరోచితంగా పోరాడి వీర మరణం పొందిన మురళి నాయక్ సంతాప సూచికంగా ఘనమైన నివాళులర్పించి మౌనం పాటించడం జరిగినది. తదనంతరం భారత వీర జవాన్ మురళి నాయక్ జ్ఞాపకార్థం.... పాదాచారులకు శంభునిపేట సెంటర్లో మజ్జిగ పంపిణీ చేసి భారత సైన్యానికి చేదోడు వాదోడుగా ముందుండాలని కోరుకోవడం జరిగినది జై జవాన్ జై కిసాన్, ఈ సంతాప సభ కార్యక్రమంలో..... పూసల కిరణ్. దామర కొండ కరుణాకర్. కొల వరుణ్. మండల నరసింహా రాములు.కుసుమ రాము. రాజనాల కోటేశ్వర్ కడిదల ప్రణయ్. తాళ్ల పెల్లి సంబంధం కర్నే రవీందర్. ఆడెపుచందర్. అయిత వంశీ. అసనుటి సుధీర్. బత్తిని భద్రయ్య. జనార్ధన్. రాజు రమేష్ కుమార్ కంచ మల్లయ్య శివ. ఆడెపు అనిశెట్టి విష్ణు.తదితరులు పాల్గొనడం జరిగినది ..జై జవాన్ జై కిసాన్ భారత్ మాతాకీ జై

## మంత్రిని కలిసిన ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్ పర్సన్ సునీత ఏం. భగత్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న సునీతా ఎం. భగవత్ , అటవీ పర్యావరణ,దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అటవీ అభివృద్ధి, హరిత తెలంగాణ లక్ష్యాల అమలులో మంత్రి కొండా సురేఖ , సునీత భగవత్ కు దిశా నిర్దేశం చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ





వరంగల్ సిటీ నీలగిరి వార్త.

బీజేపీ సీనియర్ నాయకులు టేకుమట్ల రేణుక - మల్లేష్ యాదవ్ కుమారుడి వివాహానికి కొన్ని అనివార్య కారణాల వాళ్ళ హాజరుకాలేకపోవడంతో ఈ రోజు వారి స్వగృహానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ వారి వెంట రత్నం సతీషా , భకం హరిశంకర్ మాచర్ల దీన్ దయాల్ మాచర్ల రవీందర్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి,ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో తహసీల్దార్ ఇక్బాల్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి చిన్నారుల వందనం



వరంగల్ సిటీ నీలగిరి వార్త.

భారతీయుల క్షేమం కోసం తమ ప్రాణాలని సైతం లెక్కచేయకుండా వీరోచిత పోరాటం చేస్తున్న భారత సైనికులకు వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులు అభివందనాలు తెలియజేశారని వికాస తరంగిణి వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ బచ్చు రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు రాధాకృష్ణ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులు గత కొద్ది రోజులుగా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భావి తరాలు బాగుండాలని అద్భుతమైనటువంటి పోరాటం చేస్తున్న సైనికులకు సెల్యూట్ చేస్తూ, నినాదాలు ఇస్తూ , దేశభక్తి పాటలు పాడుతూ దేశ ప్రజల కోసం వీరమరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటించారు. వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న చిన్నారులలో ఆధ్యాత్మిక చింతనతోపాటు దేశభక్తిని నిర్మాణం చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి ప్రజ్ఞ టీచర్లు, చిన్నారులు పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ అగ్ని వీరు మురళి నాయక్ ఘన నివాళి

వరంగల్ సిటీ నీలగిరి వార్త.



తెలుగు తల్లి కన్న బిడ్డ భరతమాత ముద్దుబిడ్డ అయిన టువంటి అగ్ని వీర్ మురళి నాయక్ ఆపరేషన్ సింధూర్ కోసం జమ్ము సరిహద్దుల్లో పాక్ సైనికులతో హెూరాహెూరీగా పోరాడుతూ జరిగిన కాల్పుల్లో వీరుడు మురళి నాయక్ గారు వీరమరణం పొందడం జరిగింది ఆ వీరుని స్మరించుకుంటూ వరంగల్ తూర్పు తెలుగుదేశం పార్టీ పక్షాన వరంగల్ చౌరస్తా సెంటర్లో మురళి నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఆ వీరునికి నివాళులు అర్పించడం జరిగింది తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శిర బోయిన రాజు బజ్జురి వీరేశం తౌటం సంపత్ కుమార్ పోలె పాక సాయి కుమార్ పాల్గొన్నారు.